అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 05 జనవరి 2023



వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

నవతెలంగాణ- మోతే

త్వరలో వందశ్శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని పంచాయతీరాజ్ డివిజనల్ అధికారి సమ్మిరెడ్డి సిబ్బందిని కోరారు. బుధవారం మండల పరిస్థితి కార్యాలయంలో పంచాయతీరాజ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇంటి పన్ను వసూలు చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. రాఘవపురంలో గ్రామ అధికారులు పాల్గొని రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వైకుంఠధామం నర్సరీ డంపింగ్ యార్డ్ పరిశీలించారు. హరితహారంలో భాగంగా త్వరలో బ్యాగులల్లో ఇసుక నింపి మొక్కలు నాటాలని సిబ్బందిని కోరారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్ రెడ్డి పిఓపిఆర్డి హరి సింగ్ నాయక్ సర్పంచి గంగయ్య కార్యదర్శి ఉన్నారు.

డ్రెయినేజీ పరిశీలన

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పట్టణకేంద్రంలో బుధవారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ మారుతీ ప్రసాద్, కౌన్సిలర్ సంఘ భూపతితో కలిసి కాలనీలలో డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. స్థానిక సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, జనగాం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు



సూర్యాపేటలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య



మిర్యాలగూడలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి



- **తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వీరయ్య**

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక ఉద్యమాలు నిర్మిస్తామని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వీరయ్య అన్నారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రవాణారంగ కార్మికుల సంఘర్ష యాత్ర బుధవారం సూర్యాపేట జిల్లాకేంద్రానికి చేరుకుంది. యాత్రకు ట్రాన్స్‌పోర్టు కార్మికులు స్వాగతం పలికారు. స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో జరిగిన సభలో వీరయ్య ప్రసంగించారు. తెలంగాణ వ్యాప్తంగా 20 లక్షల మంది కార్మికులు ట్రాన్స్‌పోర్టు రంగంలో పనిచేస్తున్నారన్నారు. వారందరూ కూడా వెనుకబడిన తరగతులకు



నేరేడుచర్లలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

సంబంధించిన వారేనన్నారు. దాదాపుగా పది నుంచి 40 ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికులకు మోడీ ప్రభుత్వం తెచ్చిన మోటారు వాహన చట్టం 2019 గొడ్డలి పెట్టుగా మారిందన్నారు. ఉన్నతమైన చదువులు చదువుకొని పొట్టకూటి కోసం ఆటో టాక్స్ గూడ్స్, స్కూల్ బస్సులు, లారీలు, ప్రయివేటు అద్దె బస్సులు నడుపుతూ కాలం గడుపుతున్నారన్నారు. కానీ పాలకులు వారి సంక్షేమ కోసం సమగ్రమైన చట్టాలు ఏమి తీసుకురావడం అన్యాయమన్నారు. పొట్ట కూటి కోసం డ్రైవర్ వృత్తిలో ఉన్న నిరుపేద కార్మికులకు ప్రభుత్వం ఎక్కిన మోటారు చట్టం వల్ల నష్టమే ఎక్కువగా జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు చేసే పెనాల్టీల వల్ల సగం పెనాల్టీలకే సరిపోతుందన్నారు. వాహనదారులకు వేసే ఫైన్లలో రూ.50 నుంచి లక్షల దాకా ఉంటుందన్నారు. చెల్లించకపోతే జైలు జీవితాలు గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మది వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి పూరపాటి రమేష్, చెరుకు ఏకలక్ష్మి, బత్తుల సుధాకర్ ,మామిడి సుందరయ్య ,ఎం.శేఖర్, సాయికుమార్ ,స్వరాజ్యం, యాతాకుల ఎంకన్న, ప్రజా సంఘాల నాయకులు నాగార్జున రెడ్డి, ములకలపల్లి రాములు, మట్టపల్లి సైదులు, కోట గోపి ,వేల్పుల వెంకన్న, మధు, లక్ష్మణ్ ,శ్రీకంఠం, రంగు వెంకన్న ,నరసయ్య, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నేరేడుచర్ల: రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రవాణా రంగ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణా రంగా కార్మికుల సంఘర్ష యాత్ర బుధవారం సాయంత్రం నేరేడుచర్ల పట్టణానికి చేరుకుంది. ఈ జాతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మందికి పైగా కార్మికులు రవాణా రంగాల్లో పనిచేస్తున్నారన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ,మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ ,జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు ,నేరేడుచర్ల మండల కన్వీనర్ లీల రామ్మూర్తి , మాజీ ఎంపీపీ పారుపల్లి శేఖర్ రావు, ఎస్కే.ఆఫీజ్, కుంకు తిరుపతయ్య , పాతూరి శ్రీనివాసరావు, బొల్లేపల్లి శ్రీను, నగేష్, తాడోజు శ్రీనివాస్, అంజి కోదాటి సైదులు మదార్ నాగేశ్వరరావు శీను తదితరులు పాల్గొన్నారు.

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

- **మోటారు వాహనాల చట్టం సవరణ మార్చాలి**
- **మిర్యాలగూడలో సంఘర్ష యాత్రలో వీరయ్య, శ్రీకాంత్, జూలకంటి**

నవతెలంగాణ-మిర్యాలగూడ



రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర బుధవారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకుంది. ఈదులగూడెం సుందరయ్య చౌరస్తా నుండి రాజీవ్ చౌక్, బస్టాండ్ ఎదురుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ భవన్ వరకు బైక్ ప్రదర్శన నిర్వహించారు.



ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులను కుదేలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహన సవరణ చట్టం తీసుకొచ్చిందని ఆరోపించారు. ఆ చట్టం వల్ల రవాణా రంగం కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పే విధంగా ఉందని ఆ చట్టాన్ని వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. కార్మికులను ప్రభుత్వం ఓటర్లుగానే గుర్తిస్తుందని, వారి సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. కరోనా తర్వాత డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని, కుటుంబ పోషణ భారంగా మారి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకే ఈ సంఘర్ష యాత్ర నిర్వహిస్తున్నామని, యాత్ర ముగిశాక రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేయాలని డబుల్ బెడ్రూమ్ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి డ్రైవర్లను ఆదుకోవాలని అన్నారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికులు బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు యాత్ర ప్రతినిధులకు పూలమాలతో సత్కరించారు. సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే .రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ తిరుపతి, రామ్మూర్తి, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, ప్రజానాట్యం మండలి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రమౌళి, ఆయా రంగాల కార్మిక సంఘం నాయకులు కరిమునిస, పార్వతి, గోవర్ధనమ్మ వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రెవిడాల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్ పాషా, రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గొలనుకొండ ప్లాట్ల సమస్యను పరిష్కరించాలి

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**



నవతెలంగాణ -భువనగిరి

ఆలేరు మండలం గొలనుకొం డ గ్రామ పాట్ల సమస్యలను పరిష్కరించాలని, సర్వేనెంబర్ 42 272లో ఇండ్ల నిర్మాణ అనుమతులివ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ ఆలేరు మండలం గొలనుకొండ గ్రామ సర్వేనెంబర్ 42, 272లో ఏ 11-15 గుంటల భూమిని ఎగ మామిడి రామ్ రెడ్డి వద్ద 1994లో కొనుగోలు చేసి 196 నిరుపేదలైన ఎస్సీ, బీసీ, ఓసీ, వికలాంగులకు కుటుంబ నియంత్రణ చేసుకున్న వారికి ఇంటి స్థలాలు ప్రభుత్వ పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఆ ఇంటి స్థలంలో అప్పటినుండే ఇప్పటివరకు మౌలిక సౌకర్యాలు విద్యుత్, మంచినీరు, ఇతర సౌకర్యాలు లేనందున , ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎక్కువమంది లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకోలేక పోయారన్నారు. కొంతమంది సగంలోనే ఇండ్ల నిర్మాణాలు ఆపివేసారన్నారు. ఈ విషయంలో గతంలో అనేక ధర్నాలు నిరాహార దీక్షలు చేశారన్నారు. అందుకు ఫలితంగా తహసీల్దార్ లబ్దిదారుల సమక్షంలో సర్వే నిర్వహించి, పొజిషన్ల వారిగా హద్దులను నిర్ణయించినారన్నారు. గత సంవత్సరం ఇండ్ల నిర్మాణం కోసం లబ్దిదారులు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి ప్లాట్ల లబ్దిదారులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, గొలనుకొండ శాఖ కార్యదర్శి సంగీరాజు, ప్లాట్ల సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్ పాల్గొన్నారు.

జప్తి వీరప్పగూడెంలో ప్రభుత్వ భూమికి ఎసరు

- **ట్రస్ట్ స్కూల్ పేరుతో కొల్లగొట్టేందుకు ఎత్తులు**
- **రియల్టర్ల పడకనీడలో 20 ఎకరాల ప్రభుత్వ భూమి**
- **ట్రస్ట్ ఏర్పాటు సాకుతో రియల్ మోసానికి తెర**
- **చోద్యం చూస్తున్న అధికారులు**



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పై బడా రియాల్టర్ల కన్ను పడింది. పడావు... ప్రభుత్వ భూముల కబ్జాకు తెరలేచింది. పేరు మోసిన ట్రస్టుల పేరుతో రియల్ వ్యాపారాలు చేసి కోట్లు కొల్లగొట్టే ఎత్తులకు శ్రీకారం చుట్టబడింది. దొడ్డి దారిన ప్రభుత్వ భూమిని ట్రస్ట్ పేరు మీద చేసేసి... మిగతా పట్టా భూమిని ఎంచక్కా ప్లాట్ల లెక్క చేసే రియల్ దందా మొదలైంది. అందుకే పచ్చని మారుమూల పల్లెలోకి... 20 ఏళ్ల క్రితం పరిశ్రమ కోసం కొనుగోలు చేసి పడావుగా ఉన్న ఎరువుల కంపెనీ భూమిలోకి రియల్ మాఫియా ప్రవేశించింది. ఇదే అదునుగా పేరు గడిచిన ఓ ట్రస్ట్ పేరుతో కార్పొరేట్ హాస్పిటల్స్... స్కూల్ నిర్మిస్తామని ప్రచారం చేస్తూ... అందుకోసం పట్టా భూమి కాకుండా సమీపంలోని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని దొడ్డి దారిన మళ్లించేందుకు రాష్ట్రస్థాయి రాజకీయం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్పగూడెం గ్రామంలో గల ఓ ఎరువుల కంపెనీ భూముల వ్యవహారం రాజకీయంగా చర్చకు దారితీస్తుంది. సర్వేనెంబర్ 216 నుంచి 224 వరకు ఉన్న కంపెనీ పట్టా భూములకు సమీపంలో గల 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు అడ్డదారి పైరవీలు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ భూమిలో ఎలాంటి అనుమతులు... సౌకర్యాలు లేకుండానే మ్యాపులపై ప్లాట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం. దీంతో పాటు ట్రస్టు పేరుతో ప్రభుత్వ భూమి బదలాయింపుకు పాల్పడుతున్న వైనంపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జప్తి వీరప్పగూడెం గ్రామస్తులు కోరుతున్నారు.



బీఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ- తుంగతుర్తి

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని, దేశం అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్ ద్వారానే సాధ్యమని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కల్యాణ లక్ష్మి పథకం ఆడబిడ్డలకు వరం లాంటిదన్నారు. నీళ్ళు,నిధులు,నియామకాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయడం లేదన్నారు. అనంతరం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీలో రూ.20 లక్షలతో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో రూ.20 లక్షలతో ఎస్సీ కమిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు డప్పు సప్పులతో కోలాటాలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. కొందరు ఆయనను తమ భుజాల పైన ఎత్తుకొని ఊరేగించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, తహసీల్దార్ రాంప్రసాద్,డిప్యూటీ తహసీల్దార్ పుష్ప,ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్,ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,వైస్ చైర్మెన్‌మట్టపల్లి శ్రీశైలం యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, గ్మా కటకం వెంకటేశ్వర్లు స్థానిక సర్పంచ్ గుగులోతు ఈరోజీ, గోపగాని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు టీఎల్ఎం తప్పనిసరి

విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు బోధనోపకరణాలు ఉపయోగపడతాయని స్థానిక శాసన సభ్యుల్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోధనోపకరణల సామగ్రి ప్రదర్శనకు హాజరై మాట్లాడారు. ఈ ప్రదర్శనలో 25 పాఠశాలలు పాల్గొనగా 168 బోధనోపకరణాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు మండల విద్యాశాఖ అధికార బి. లింగయ్య ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- **మంత్రి జగదీశ్‌రెడ్డి**
- **కోటితో డయాలసిస్ సెంటర్, నూతన అంబులెన్స్ ఏర్పాటు**

నవతెలంగాణ-నాగార్జునసాగర్



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేద ప్రజలకు వైద్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలోని కమలా నెహ్రూ దవాఖానలో రూ.కోటి వ్యయంతో డయాలసిస్ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పేద ప్రజలకు రోజుయ రోజుకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువవుతుందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యల నుంచి దీర్ఘకాలిక వ్యాధుల వరకు కూడా నయం చేసుకోవడానికి ప్రభుత్వ దవాఖానకు వచ్చే పరిస్థితి నెలకొందని, సీఎం కేసీఆర్ వైద్యాన్ని పూర్తి స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరించాలని, పేద ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యం అందుబాటులో తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభిస్తున్నారని తెలిపారు. గతంలో డయాలసిస్ అంటే కేవలం హైదరాబాద్ లో మాత్రమే ఉండేదని, సెంటర్లలో రోజుల తరబడి రోగులు నిరీక్షించేవారని సరైన సమయానికి డయాలసిస్ చికిత్స అందక సమైక్య పాలనలో చనిపోయిన వారు ఎందరో ఉన్నారన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రానికే కాకుండా నియోజకవర్గ కేంద్రానికి కూడా డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని ముఖ్యమంత్రి పేద ప్రజల రుణం తీర్చుకుంటున్నారన్నారు. కమలా నెహ్రూ దవాఖానలో ప్రారంభించిన డయాలసిస్ కేంద్రంలో రోజుకు 20 మంది పేసేంట్లకు డయాలసిస్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించమన్నారు. అంతేకాకుండా డయాలసిస్‌కు కావాల్సిన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించుకున్నామని చెప్పారు. గతంలో చిన్న పాటి జ్వరం వచ్చిన ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలంటేనే ప్రజలు భయ పడేవారని ఇప్పుడు ఎలాంటి రోగం వచ్చిన ప్రభుత్వ దవాఖానకు వెళ్తే వైద్య సదుపాయం అందుతుందనే విశ్వాసం ప్రజల్లో కలిగిందని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాంత ప్రజలందరూ ఈ డయాలసిస్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డికి ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రై కార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, జిల్లా ఆస్పత్రుల సమన్వయ కర్త డాక్టర్ మాత్రు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ భాను ప్రకాష్, నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మెన్ కర్ణ అనూష రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీచైర్మెన్ మహేందర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని యాదగిరిగుట్టలోని ఆయన నివాసం వద్ద పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్ , కటకం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏపీవోకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అదనపు ప్రోగ్రాం అధికా ఇమాన్యుల్ గుండాల మండలంకు బదిలీ కావడంతో బుధవారం ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు శాలువతో ఘనంగా సన్మానించారు .అనంతరం షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటరమణ, ఎం పి ఓ సలీం, సీనియర్ అసిస్టెంట్ హవీలా, జూనియర్ అసిస్టెంట్ మంజుల ,టెక్నికల్ అసిస్టెంట్ లు చారి, మానస ,పంచాయతీ కార్యదర్శులు కనకరాజు, స్వప్న, ఇందిరా, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎండి షాబేర్ పాషా కుటుంబాన్ని పిఎసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ , లయన్ డాక్టర్ చింతకింది మురహరి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఐదు కిలోల వంటనూనె అందజేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నల్లగొండ కలెక్టరేట్ : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం(సీఎంఓఎస్ఎస్) ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాల్లో పీజీ, డాక్టర్ కోర్సు విద్యను అభ్యసిస్తూ ఉపకార వేతనాలు పొందడం కోసం అర్హత గల మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి గోశిక బాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా, కెనెడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, న్యూజిలాండ్ దేశాలలోని విశ్వవిద్యాలయాల్లో 1 ఆగస్టు 2022 నుండి 31 డిసెంబర్ 2022 కాలంలో అడ్మిషన్ పొందిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తిగల మ్యెనారిటీ విధ్యార్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా అన్ లైన్‌లో ఈనెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసిన అనంతరం హార్డ్ కాపీలను ఈనెల 31 లోగా జిల్లా మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. మైనారిటీస్ విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగపరచుకోవాలని సూచించారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
గురువారం 05 జనవరి 2023

పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జాతీయ వర్క్‌షాప్‌కు ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్ పల్లి



పచాయతీ రాజ్, గ్రామీణ ఉపాధి,ప్రాజెక్ట్ ద్వారా న్యూఢిల్లీలో. జాతీయ వర్క్‌షాప్ కు ఎంపీపీ సూది రెడ్డి నరేందర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈనెల 5 ,6 తేదీల్లో జరిగే వర్క్ షాప్‌లో పాల్గొని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి పై మాట్లాడనున్నారు. ఈ వర్క్‌షాప్ న్యూఢిల్లీలో గల డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్, జన్ పథ్, న్యూలో జరగనుంది.

కార్మికుల సంఘర్ష యాత్రను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ- మర్రిగూడ

రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో సంఘర్షణ యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆటో, తుఫాన్ రంగ డ్రైవర్ల ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నేడు నల్లగొండకు వచ్చే జాతకు మర్రిగూడ మండల నుండి రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంకణాల యాదయ్య, భీమనపల్లి సైదులు, రమావత్ లక్ష్మణ్ నాయక్, ఎడ్ల చంద్రమౌళి, ఈద జంగయ్య, భీమ్లా నాయక్, దుబ్బ వెంకటయ్య,



కొంపెల్లి యాదయ్య, లప్పంగి సాయి, భీమనపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

రామనర్సింహారెడ్డి మృతి సీపీఐ(ఎం)కి తీరని లోటు

నవతెలంగాణ-నల్లగొండ

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పులిచింతల రామనర్సింహారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండలం ఎర్రగడ్డగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పులిచింతల రామనర్సింహరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారు ఫోన్ ద్వారా ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించారు. రామనర్సింహారెడ్డి పార్టీకి చేసిన సేవలు వేల కట్టలేనివన్నారు. నరసింహారెడ్డి అంతిమయాత్ర గురువారం తన స్వగ్రామమైన ఎర్రల గడ్డల గూడెంలో జరగనుంది. అనంతరం పులవురు పార్టీ సభ్యులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం బిక్షం, బిరెడ్డి సీతారాంరెడ్డి, కంది దామోదర్ రెడ్డి,



శాగం ఈశ్వరమ్మ పై చర్యలు తీసుకోవాలి

- మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పెద్దవూర మండలం కుంకుడు చెట్టు తండా చలకుర్తి శివారులో గిరిజన పేద రైతుల భూములను అక్రమంగా కబ్జా చేసుకుని ఆరో ఆరులో పాస్ బుక్కులు తీసుకున్న ఈశ్వరమ్మ పై ప్రత్యేక విచారణ జరిపించి, పాసుబుక్కులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ కమల నెహ్రూ హాస్పిటల్‌లోని డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి ఈశ్వరమ్మ బాధిత రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 ఎకరాలు ఉన్న శాగం ఈశ్వరమ్మకు 42ఎకరాలకు ఆర్ఓఆర్‌లో భూమి పట్టాలు ఎలా వచ్చాయని, ఆరో వారి పట్టా పాస్బుక్‌లోకి సహకరించిన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత కొన్ని ఏండ్ల నుంచి అనేక



కార్యక్రమాలు, వినతిపత్రాలు ఇస్తున్న వారి సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు. ఇప్పటికైనా శాగం ఈశ్వరమ్మ పై చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమావత్ నరేష్‌నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవి నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ రవీందర్, రైతులు గ్యామ, లాలు, పీలు, బిక్షంరెడ్డి, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 9వ తేదీన హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు, మిర్యాలగూడ మాజీ ఎంపీ, ఎంసీపీఐయూ పొలిట్ బ్యూరో సభ్యులు బీమిరెడ్డి నరసింహరెడ్డి శతజయంతి వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో బీఎన్ విగ్రహం దగ్గర బుధవారం శత జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట స్ఫూర్తి రాజకీయ, సామాజిక అంశాలపై బీఎన్ ప్రభావం అనే అంశంపై జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎఫ్‌డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపి, నాయకులు మోహన్‌నాయక్, కాశి, జ్యోతి, కార్తీక్, సందీప్, గురవయ్య, లింగమ్మ , శ్రీను, జనార్ధన్, రామ్ పాల్గొన్నారు.



రైతుల కన్నీరు తుడిచిన వ్యక్తి కేసీఆర్

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతుల కన్నీరు తుడుచారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి బ్రిడ్జి వద్ద 37 కాలువలకు సాగు నీటిని విడుదల చేశారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేసి హారతినిచ్చారు. అనంతరం తూము గేట్లు ఎత్తి నీటిని కాల్వలోకి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ రైతుల కోసం రైతు బీమా, రైతు బంధు, లాంటి పథకాలే కాకుండా రైతు వేదికలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పంట సమాచారం అందుబాటులో ఉండేటట్టు చేశారన్నారు. చిన్న చెక్ డ్యాముల నుంచి మొదలుకొని కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులకు పూర్తి చేసి నీటిని నిల్వచేసి భూగర్భ జలాలను పైకి రప్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కనగల్ ఎంపీపీ కరీం పాషా, శాఖ ఇంజినీరింగ్ అధికారులు, తిప్పర్తి వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్లగొండ, తిప్పర్తి బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దెప వెంకట్‌రెడ్డి, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు బకరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కడవరకు కమ్యూనిస్టుగా బూరుగు నారాయణ



నవతెలంగాణ-చిట్యాల

కడవరకు కమ్యూనిస్టుగా ఉన్న బూరుగు నారాయణ పేదల పక్షపాతిగా ఉన్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో బుధవారం జరిగిన బూరుగు నారాయణ సంతాప సభకు ఆయన హజరై మాట్లాడారు. వట్టిమర్తి గ్రామ రైతు సహకార సంఘం అధ్యక్షులుగా, కల్లు గీత కార్మిక సంఘం నాయకులుగా, సీపీఐ(ఎం) శాఖ సభ్యులుగా పని చేసిన నారాయణ సేవలు మరువలేనివని కొనియాడారు. ముందుగా నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. బూరుగు శీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పీటీసీ మెంబరు పామనుగుల్ల అచ్చాలు, పార్టీ నాయకులు రాచమల్ల రామచంద్రం, రాచకొండ శ్యామ్ సుందర్, నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, చింతపల్లి క్రిష్ణయ్య, బూరుగు అజయ్‌కుమార్, విజయ్‌కుమార్, పాండు, రమేష్, మహిళా సంఘం నాయకురాలు దండెంపల్లి సరోజ, బూరుగు క్రిష్ణవేణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

- మొత్తం 26,433 అభ్యర్థులకుగాను 23,524 హాజరు

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా కేంద్రంలోని మేకల అభినయ్ స్టేడియంలో గత నెల డిసెంబర్ 8 నుండి జనవరి 4 వరకు నిర్వహించిన పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలు బుధవారంతో ముగిశాయి. జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి సూచనల మేరకు ప్రత్యేక అధికారి చీఫ్ సూపరింటెంట్ డాక్టర్ పీ.శబరిష్, నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు పర్యవేక్షణలో రాష్ట్ర పోలీసు నియామక మండలి సూచించిన నియమాల ప్రకారం అభ్యర్థులకు ఎలాంటి అవకతవకలకు దారి లేకుండా పకడ్బందీగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా సీసీ కెమెరాల నిఘాలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సాంకేతిక నిపుల సహకారంతో ప్రశాంతంగా దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 26,433 అభ్యర్థులకుగాను 23,524 అభ్యర్థులు హాజరుకాగా,



12,124 అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు, ఎస్‌బీ డీఎస్పీ మోగిలయ్య, నల్లగొండ డీఎస్పీ నరసింహ రెడ్డి, మిర్యాల గూడ డీఎస్పీ వెంకటేశ్వర రావు, డి.సి.ఆర్.బి డిఎస్పీ రమేష్, ఏ.ఆర్ డిఎస్పీ సురేష్, సూర్యాపేట డిఎస్పీ రవి, ఏఓ మంజు భార్గవి, సిఐ లు ఆర్.ఐ లు యస్ ఐ లు ఆర్ ఎస్.ఐలు సిబ్బంది, ఐటీ కోర్ టీమ్, టెక్నికల్ సిబ్బంది,మెడికల్ సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందుల కోసం బ్రెయిలీ లిపిని కనుక్కొని దానిని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చిన బ్రెయిలీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు చల్లోజు శ్రీనివాస్, బాణాల సునీత , సబిత, కేర్ గీవర్ రాపర్తి నరసమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దామరచర్ల మండలం మోడల్ స్కూల్‌లో విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలని ఆర్‌వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీల పట్ల ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అసభ్య పదజాలంతో దూషిస్తూ ఆదర్శ పాఠశాలలో మత ప్రచారాలకు పాటుపడుతున్న పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఈ విషయంపై విద్యాధికారులకు అనేకసార్లు విన్నవించిన పట్టి పట్టనట్టు వ్యవహరించారని తెలిపారు. తక్షణమే ప్రిన్సిపాల్‌ను విద్యాధికారులు విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యా అధికారుల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు వాదుద్, ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, టౌన్ నాయకులు నుమన్, తరుణ్, ఉపేందర్, ఆకాష్ పాల్గొన్నారు.



నేషనల్ లెవెల్ ట్రైనింగ్‌కు జిల్లా విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నేషనల్ లెవెల్ (జేఆర్‌సీ) ట్రైనింగ్‌కు నల్లగొండ జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం అమరేందర్‌రెడ్డి స్థానికంగా మాట్లాడారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి విద్యార్థులకు ఈనెల7 నుండి13 వరకు హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర పట్టణంలో టీబీ మలేరియా, హెచ్ఐవి, ఎయిడ్స్, గ్లోబల్ వార్మింగ్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్, స్వచ్ఛభారత్, డిజాస్టర్ మేనేజ్మెంట్, సోషల్ వాల్యూస్ హై డొనేషన్ తదితర విభాగాలపై ఏడు రోజుల ట్రైనింగ్‌లో భాగంగా నల్లగొండ జిల్లా రెడ్ క్రాస్ యూత్ వింగ్ నుండి కేపీఎం జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. ట్రైనింగ్ వెళ్తున్న విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ డాక్టర్ పుల్లారావు, జేఆర్‌సీ కోఆర్డినేటర్ మందడి నర్సిరెడ్డి, జిల్లా యూత్ కోఆర్డినేటర్ మర్రిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాలేజీ లెక్చరర్ కోఆర్డినేటర్ సింగం శ్రీనివాస్, సద్దాం హుస్సేన్, ఎన్నికైన విద్యార్థులు ఎస్.నాగరాజు, పీ.లక్ష్మిఈశ్వర్, విగ్నేష్, ఎల్. యగేందర్, కే.రామ్ చరణ్, తదితరులున్నారు.



మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడెం మండలం రానిపాలెం గ్రామ చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గంను బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మెర సత్యం, ఉపాధ్యక్షులుగా వాకిటి వెంకన్న, కార్యదర్శిగా ఈర్ల సైదులు, డైరెక్టర్లుగా వీర్ల గురువయ్య, యారా చిన్న నరసయ్యలను ఎన్నుకున్నారు. సంగం అభివృద్ధికి సహకరించాలని సంఘం సీనియర్ నాయకులు పోలగాని శ్రీనివాస్ కోరారు. మత్స్య కార్మికులకు సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మికులు చిన్న సైదులు, మత్స్య కార్మికులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటి ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డుకు చెందిన పర్వత నాగరాజు ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘటనను బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న 5వ వార్డు కు చెందిన కందుల స్వరూప, పానుగంటి మురళి, ఎండీ. నజీర్ తదితరులను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల మృతి చెందిన చిట్టిపోలు స్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉదయం ప్రార్ధనా సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్లీవమ్మా ఆధ్వర్యంలో ఉత్తమ బోధన ఉపకరణాలకు అవార్డులు తెచ్చిన ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వనజ భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గోలి భాస్కర్ ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, శ్రీదేవి ,రూప, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రవికుమార్‌కు తెలుగు తేజం విశిష్ట పురస్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన బాషపాక రవికుమార్‌ను తెలుగు తేజం విశిష్ట పురస్కారం వరించింది. పుడమి సాహితి వేదిక జాతీయ అధ్యక్షులు బాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాలుగో వార్షికోత్సవ పురస్కరించుకొని భాష పాక రవికుమార్ ఎంపిక చేసినట్లు చెప్పారు. పుడమి సాహితి వేదిక నాలుగో వార్షిక వేడుక వేడుకలను చిట్యాల పట్టణంలో నిర్వహిస్తున్నారు. భాషాపాక రవికుమార్ తెలుగు భాషా రంగంలో ప్రావీణ్యం సంపాదించారు. ఎంఏ తెలుగు, ఉపాధ్యాయ శిక్షణ బీఈడీ పూర్తి చేసి 2008 లో మొదటి సారి ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయుడిగా 2009లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కలపల్లిలో ఉచితంగా 6 నుండి 10వ తరగతి వరకు తెలుగు బోధన చేశారు. 2010 నుండి 2014 వరకు మహాత్మా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయుడి గా 2014 లో కొందరు భాగస్వామ్యంలో కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రారంభించి 2019 వరకు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారు.



విజ్ఞాన భాండాగారాలను సద్వినియోగం చేసుకోండి

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ మల్లికార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

విజ్ఞాన బండాగారాలైన గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి కోరారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం చైర్మెన్ సందర్శించారు. పుస్తకాలు రికార్డుల వివరాలను అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఎన్నో రకాలైన పుస్తకాలు దిన పత్రికలు ఉంటాయని, చిన్నారులను మొదలుకొని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం ఉపయోగపడే పోటీ పరీక్ష మెటీరియల్ కూడా అందుబాటులో ఉంటాయన్నారు. పుస్తకాలు కొనుగోలు చేయలేని వారు గ్రంథాలను ఉపయోగించుకొని ఎంతో ఉన్నత స్థితికి చేరుకున్న వారు కూడా ఉన్నారన్నారు. దాతలు కూడా గ్రంథాలయానికి పుస్తకాలను వితరణ చేసి అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. స్థానిక గ్రంథాల అభివృద్ధి కోసం స్థానికులు రూ.100 సభ్యత్వం తీసుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. భవనంలో మరుగుదొడ్ల ఏర్పాటుకు తగినన్ని నిధులు విడుదల చేస్తానన్నారు. మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భవనానికి రంగులు వేయించేందుకు నిధులను సమకూర్చాలన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి చిట్యాల మున్సిపాలిటీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి చైర్మెన్ దాసరి నర్సింహా పాలక వర్గం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనిక శేఖర్, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య, గ్రంథాలయ సెక్రటరీ అనిల్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్ర కాంత్, ఎలిమినేటి రవీందర్ రెడ్డి, ఆవుల ఆనంద్, గంట శ్రీనివాస్‌రెడ్డి, జగిని బిక్షంరెడ్డి, కోనేటి ఎల్లయ్య జయరపు శివ, చిత్రగంటి ప్రవీణ్, ముబీన్, గండమల్ల శంకర్, జిట్ట శేఖర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ఎస్పీకి అదనపు బాధ్యతలు

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ ఎస్పీ రేమ రాజేశ్వరిని యాదాద్రి జోన్ డీఐజీగా నియమించారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 29 మంది ఐపీఎస్ ఉన్నత అధికారుల బదిలీలో భాగంగా సంవత్సరం కాలంగా నల్లగొండ ఎస్పీగా పనిచేస్తున్న రేమ రాజేశ్వరిని యాదాద్రి జోన్ డీఐజీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నల్లగొండ ఎస్పీగా రేమ రాజేశ్వరి కొనసాగనున్నారు.

ఆర్థిక సాయం కోసం దరఖాస్తుల ఆహ్వానం


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యములో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సాయం కోసం అర్హులైన, ఆసక్తిగల తెలంగాణ రాష్ట్రంలోని ముస్లింలు, సిక్కులు, పార్శీలు, బౌద్ధులు, జైనులు నుండి ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి గోశిక బాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీ కమ్యూనిటీల ఆర్థిక అభివృద్ధి, సాధారణ అభ్యున్నతి కోసం చిన్నపాటి యూనిట్లు, వివిధ అనుబంధ వ్యాపార కార్యకలాపాలు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుటకై మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎకనామిక్ సపోర్ట్ స్కీం క్రింద బ్యాంక్ లింక్డ్, నాన్ బ్యాంక్ లింక్డ్ సబ్సిడీల కొరకుదరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారుల వయస్సు 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతము వారు 1.50 లక్షలు, పట్టణ ప్రాంతము లో 2 లక్షల రూపాయలు మించకుండా ఉండాలని తెలిపారు. tsobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా అన్ లైన్‌లో నేడు సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఇతర వివరాలకు 9494345471,7386565655ను సంప్రదించాలని తెలిపారు.

ఎల్ఓసి చెక్కు అందవేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీలోని ఏడవ వార్డుకు చెందిన పులిగిల్ల బిక్షం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రెండు లక్షల ఎల్‌వోసీ చెక్కును బుధవారం బిక్షం నివాసంలో ఆయన భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, ఇమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
గురువారం 05 జనవరి 2023



శోభాయాత్రకు అందరూ సహకరించండి

హుజూర్‌నగర్‌రూరల్ : స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వచ్చే ఆదివారం నిర్వహించే శోభాయాత్రలో పుర ప్రముఖులు, మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఈవో గుజ్జుల కొండారెడ్డి కోరారు. బుధవారం ఆలయ కార్యాలయంలో శోభాయాత్ర సన్నాహక సమావేశానికి అధ్యక్షతన వహిస్తూ ప్రసంగించారు. ఆదివారం వార్షికంగా జరిగే శోభాయాత్రలో దేవాలయంలో ఉన్న ఎనిమిది వాహనాలతో పాటుగా ఈ ఏడాది కొత్తగా రైతు మహిళా మండలి వారిచే తయారు చేయించిన కల్పవృక్ష వాహనం కూడా శోభాయాత్రలో భాగం కావడం విశేషమన్నారు. ఆయన వివరించారు. స్థానిక పొట్టి శ్రీరాముల సెంటర్ వద్ద ఒక గంట సేపు వివిధ రకాల కార్యక్రమాలతో కోలా భజనలతో వైభవంగా సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, అర్చకులు, సానాచార్యులు, దేవాలయం అభివృద్ధి సమితి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

నవతెలంగాణ- తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామపంచాయతీ పరిధిలో ని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి ఎస్ యాదయ్య. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులతో పాటు మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. అలాగే పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలను, సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారయ్య, ఎంఈఓ శాంతయ్య, సర్పంచ్ శాతవాహనరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి యాకోబు రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-హుజూర్ నగర్

హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో ఈనెల ఆరవ తేదీన పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన హెలిపాడు, సభా స్థలాన్ని, బలహీనవర్గాల కాలనీ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని, రూట్ మ్యాప్‌ను స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటి, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్డీఓ వెంక రెడ్డి, సిఐ రామలింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గేల్లీ అర్చనా రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అర్హులందరికీ డబుల్ బెండ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెండ్‌రూమ్ ఇండ్లు నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పొసనబోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతాంగం అధికంగా ఉన్నందున ప్రతి పీఏసీయస్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలల్లోని ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు గోడంను ఏర్పాటు చేయాలని, రైతులు పొలాల వద్దకు వెళ్లే డొంక మార్గాలు మరమ్మత్తులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకల లక్ష్మీ నరసమ్మ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చింతకుంట్ల వీరయ్య, నెట్టెం వెంకటేశ్వర్లు, చందాల బిక్షం, మదూరి నర్సింహాచారి, షేక్ కాజు, మిద్దెల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : జిల్లా కేంద్రంలో వారం రోజులుగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హులుగా గుర్తించి ఇండ్లు ఇవ్వాలని జాతీయ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి కోరారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకి డబల్ బెడ్ రూమ్ లు కట్టి ఇవ్వడం హర్షణీయం అన్నారు. కొత్తగా అప్లై చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ, అనంతుల మల్లేశ్వరి, అలివేలు, జయసుధ, లక్ష్మి దంతాల పద్మ రేఖ, కళ, అంజమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ములకలపల్లి

నవతెలంగాణ-సూర్యాపేట



డిసెంబర్ 29,30,31 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభ లలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న ములకలపల్లి రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న కూలీ,ఉపాధి హామీ వేతనాల పెంపు,ఉపాధి చట్ట రక్షణ కోసం కూలీలను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల స్ఫూర్తితో జిల్లాలో అనేక భూ పోరాటాలు నిర్వహించి పేదలకు ఇల్లు,ఇళ్ల స్థలాలు,భూములు పంపిణీ చేయడానికి ఉద్యమాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

వికలాంగులందరూ బస్సు పాసులు పొందాలి

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని వికలాంగులు అందరూ రాయితీ బస్ పాస్‌లు పొందాలని వీజేఏసీ జిల్లా కన్వీనర్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలకవీడు గ్రామపంచాయతీలో ఈనెల 6 వతేదీ మిర్యాలగూడ డిపోమేనేజర్ బీ.పాల్ ఆధ్వర్యంలో బస్‌పాస్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బస్ పాస్‌లు కావలసిన వారు సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తీసుకొని వచ్చి బస్ పాస్‌లు పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని వికలాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బుధ వారం కౌన్సిలర్ కుదురుపాక శ్రీలత రాములు ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గులాబి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, పార్టీ నాయకులు మోడెపు సురేందర్ తదితర టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండెం కృష్ణకుమార్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ డా,, పెండెం కృష్ణకుమార్ తన సొంత ఖర్చులతో పాఠశాలకు,చదువుల దేవి సరస్వతీ, స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలు , కస్తూరిబా గాంధీ చిత్రపటాలను అందించారు. ఈ సందర్భంగా టీచర్ సునీత రాణి మాట్లాడుతూ...దాత పెండెం కృష్ణ కుమార్ 30 సంవత్సరాలుగా అనేక సేవలందిస్తూ తన సొంత నిధులతో ఎంతో మందిని ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఎస్. శ్రీనివాస్ గౌడ్, ఎస్.సునీతా రాణి, పి.శ్రీనివాస్, ఎన్. నాగయ్య, డి.సైదా, ఎస్. పద్మ, టి.విజయలక్ష్మి,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గుర్తించడంలో నవతెలంగాణ ముందు

● తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ- నూతనకల్



ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించడంలో నవ తెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని తుంగతుర్తి శాసనసభ సభ్యులుగా గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు దినపత్రికలు వారధిగా పనిచేస్తూ ప్రజాసంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు చేరుస్తూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న సర్పంచుల ఫోరం



మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, తహసిల్దార్ జమీరుద్దీన్ ఎంపీడీవో ఇందిరా, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ సర్పంచులు, కొంపల్లి రామిరెడ్డి కొచ్చర్ల బాబు భదావత్ సావిత్రి చక్రధర్, మాతంగి సోమనరసమ్మ ఎల్లయ్య, ఎంపీటీసీలు పన్నాల రామ మల్లారెడ్డి గార్డుల రజిత లింగరాజు సురకంటి జానమ్మ, బీఆర్ఎస్ మండల నాయకులు పన్నాల సైదిరెడ్డి గాజుల తిరుమలరావు, బిక్కి బుచ్చయ్య గౌడ్, బాణాల సత్యనారాయణ రెడ్డి ,రేసు వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేష్ ,శంకర్ నాయక్, బద్దం వెంకటరెడ్డి, ప్రశాంత్ రెడ్డి ,బద్దం ప్రశాంత్ రెడ్డి ,కనకటి మహేష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి వారధిగా పనిచేసేది మీడియా నే అని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రం లో నవ తెలంగాణ



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తు ప్రజల ఆదాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు ఎస్ ఏ రజాక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు రెడ్డిగూడం యంపిటిసి నాగల్లి శ్రీలత శ్రవణ్ కుమార్ నాయకులు వల్లపు రమేష్,వడ్లాణం మధుసుదన్, మారెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యపేట రూరల్ : ప్రశ్నించే గొంతుకగా నవతెలంగాణ దినపత్రిక అని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి జెడ్పిటిసి జిడి బిక్షం అన్నారు.సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్ ను బుధవారం ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి జీడి బిక్షం, ఆవిష్కరించారు.ఎంపీపీ మాట్లాడుతూ... నిజాన్ని నిర్భయంగా తెలియజేసే పత్రిక అని, ప్రజల మన్ననలు పొందుతున్న ఈ నవ తెలంగాణ పత్రిక అంచలంచలుగా అభివృద్ధిలో ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి,నవ తెలంగాణ డివిజన్ ఇన్చార్జి మండల రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా స్టాపర్ జహంగీర్, మండల రిపోర్టర్ మానక సైదులు,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

పెద్దగట్టు వేలం పాటలో వ్యాపారుల రింగ్

నవతెలంగాణ -చివ్వేంల

మండల పరిధిలోని దురాజ్ పల్లిలో కొలువై ఉన్న లింగమంతుల స్వామి వేలంపాటలలో వ్యాపారులు రింగ్‌గా ఏర్పడి వేలం పాటలను దక్కించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుందిన చివ్వెంల మండలం దురాజ్ పల్లి లోని దేవాదాయ శాఖ వేలం పాటలు బుధవారం పెద్దగట్టు సమీపంలోని షెడ్డులో ప్రారంభమయ్యాయి.ఈ వేలం పాటలో వ్యాపారాలు చేసుకునేందుకు నిర్వహించిన వేలంపాటలు వ్యాపారులంతా సమీపంలోని పెద్దగట్టు కట్టపై రింగ్ గా ఏర్పడి తక్కువ ధరకు పాడేందుకు ప్రయత్నాలు చేశారు .ఈ తతంగమంతా దేవాదాయ శాఖ, పాలకవర్గం ముందే జరుగుతుండడం విశేషం.. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జాతరకు, నాయకులను పెట్టి వ్యాపారులు రింగ్ గా మారి తక్కువ ధరకు కోట్ చేస్తూ దేవాదాయ శాఖ ఆదాయాన్ని తగ్గిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. కొబ్బరికాయలు రూ.8లక్షలకు సుంకరబోయిన శ్రీనివాస్, లడ్డు పులిహోర రూ.3,80000లకు శ్యాం, తలనీలాల సేకరణ6,67000లకు శ్రీనివాస్, కొబ్బరి చిప్పల సేకరణ 1,60,000లకు నగేష్ , నాయిని బ్రాహ్మణుల హక్కు 70,000లకు సైదులు వేలం పాటలను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కోడి సైదులు యాదవ్, ఈవో కుశలయ్య, కౌన్సిలర్స్ లక్ష్మీ మకట్ లాల్, బాషా, ఆలయ డైరెక్టర్లు జటంగి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పథకం దేశానికే ఆదర్శం

● ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కుమార్

నవతెలంగాణ -నూతనకల్

కళ్యాణ లక్ష్మి పథకం దేశానికే ఆదర్శమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి పథకం లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 28 రాష్ట్రాలలో ఎక్కడ అమలు చేయని, ఈ పథకంను ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. పేదింటి ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులను భారాన్ని కొంత తగ్గించడం కోసం తీసుకున్న ఈ నిర్ణయం ను రానున్న రోజుల్లో దేశ ప్రజలందరికీ వర్తించే విధంగా సీఎం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ ఎంపిపి భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్పీటిసి కందాల దామోదర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి సర్పంచులు కొంపెల్లి రామ్ రెడ్డి కోచర్ల బాబు బదావత్ సావిత్రి చక్రధర్ గోరుగంటి ఉషా రామ్ కిషన్ రావు ఎంపీటీసీలు పన్నాల రమ మల్లారెడ్డి గార్డుల లింగరాజు సురకంటి జానమ్మ



ఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు పన్నాల సైదిరెడ్డి బాణాల సత్యనారాయణ రెడ్డి, రేసు వెంకటేశ్వర్లు చురకంటి మధుసూదన్ రెడ్డి కనకటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా కుంభమేళను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పాలకీడు



అఖిల భారతీయ బంజారా కుంభమేళాకు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల ఎంపీపీ గోపాల్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఈనెల 25 నుండి 30 వరకు కొనసాగే ఈ మేళాకు సంబంధించిన, కరపత్రాలు, వాల్ పోస్టర్‌ను ఆయన మండలంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగన సమితి సమన్వయ కార్యకర్త మాలావత్ అరుణ్ నాయక్, భూక్య రవి, జామరీ బాయ్, సక్రు, బాలు, వెంకటేశ్వర్లు, సైదా తదిరులు పాల్గొన్నారు.

ఎంఎస్పీతోనే బడుగులకు సామాజిక న్యాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

మహాజన సోషలిస్టు పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కుతుందని ఎంఎస్పీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ పేర్కొన్నారు. బుధవారం ఎంఎస్పీ పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపాలిటీ వద్ద జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంఎస్పీ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అంబేద్కర్ కలలుగన్న బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని సాధించుకుంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రకుల పేదలను, వికలాంగులను కలుపుకొని గ్రామస్థాయి నుండి మహాజన సోషలిస్టు పార్టీని బలోపేతం చేస్తామన్నారు. జిల్లా నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు పులి నాగేశ్వరరావు, ఎంఎస్పీ జిల్లా నాయకులు సిద్దేల శ్రీను, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కే. మౌలానా, ఎంఎస్పీ మండల నాయకులు పులి రాజారావు, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల ఇన్‌చార్జి పిడమర్తి పెద్ద వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసిన సావిత్రి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హుజూర్‌నగర్ ఎస్‌టీఓ బీ.సావిత్రి ఎమ్మెల్యే సైదిరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఈనెల ఆరవ తేదీన ఐటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ హుజూర్‌నగర్ పర్యటన సందర్భంగా తమ శాఖకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఓ సిబ్బంది చిలుముల వేణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎల్‌ఎం మేళా

నవతెలంగాణ-పాలకీడు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నోడల్ అధికారి బాలు అధ్యక్షతన ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్‌ఎంను ప్రదర్శించారు. వివిధ పాఠశాలల నుండి తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశాల నుంచి టీఎల్‌ఎంను తీసుకొచ్చి ఉపాధ్యాయులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శత్రు నాయక్, మండల నోడల్ అధికారి బాలునాయక్, క్లస్టర్ అధికారి శ్రీరామ్‌రెడ్డి, మండల ఆర్పీలు రెడ్డిపల్లి శ్రీనివాస్, యూసఫ్, ధర్మరాజు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువైద్య శిభిరం

నవతెలంగాణ-పాలకీడు



మండలంలోని అలింగాపురం గ్రామంలో బుధవారం నేరేడుచర్ల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్య చికిత్స శిభిరాన్ని నిర్వహించారు. 58 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక పశు వైద్యులు శ్రీకాంత్, సురేష్, శ్రీనివాస్‌రెడ్డిలు ఈ శిబిరాన్ని నిర్వహించి పశుపోషణలో రైతులకు అవగాహన కల్పించారు. అవసరమైన రైతులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గోపాల్‌నాయక్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వీరారెడ్డి, ఉప సర్పంచ్ కీత సత్యనారాయణ, గోపాల మిత్రలు, రైతులు పాల్గొన్నారు.

అడిషనల్ సెక్రెటరీ కలిసిన సర్పంచులు

నవతెలంగాణ-కోదాడరూరల్

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ అడిషనల్ సెక్రటరీ సైదా నాయక్‌ని నియోజకవర్గ సర్పంచులు బాణోతు అంబేద్కర్, బాణోతు నందలాల్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-చింతలపాలెం

ఉపాధ్యాయుల పదోన్నతులు, ట్రాన్స్‌ఫర్లు వెంటనే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ కే.శివ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం టీఎస్ యూటీఎఫ్ చింతలపాలెం శాఖ ఆధ్వర్యంలో 2023 కాలమానిని జిల్లా పరిషత్ హైస్కూల్లో నోడల్ ఆఫీసర్ అనిల్ కుమార్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, స్థానిక ప్రజా ప్రతినిధి ఆయేషా అమీర్ సాబ్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్య వెంటనే పరిశీలించాలని, పదోన్నతులు ట్రాన్సుర్లు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం. బాబు, శ్రీనివాసచారి, హర్షవర్ధన్, మణికుమారి, బ్రహ్మయ్య ప్రభాకర్, ఖాలిక్, దుర్గ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా దిగొచ్చిన స్కూల్ యాజమాన్యం

నవతెలంగాణ-కోదాడరూరల్

పోరాట ఫలితంగా పట్టణంలోని కోదాడ సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం దిగివచ్చి 40 మంది విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రకారం ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. బుధవారం పట్టణంలోని కోదాడ సైదయ్య కాన్సెప్ట్ స్కూల్‌లో యాజమాన్యంతో విద్యార్థి తల్లిదండ్రులతో చర్చల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీములో ఒకటవ , ఐదో తరగతిలో సీట్లు పొందిన దళిత విద్యార్థులకు జరిగిన అన్యాయంపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా ఒకటవ తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు, 10వ తరగతి వరకు (డే స్కాలర్) 5 వ తరగతిలో అడ్మిషన్ పొందిన వారికి ఉచిత హాస్టల్ వసతితో పదో తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తామని సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యంతో చర్చించిన ఫలితంగా వారు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) నాయకుడు షేక్ జియాలుద్దీన్ కోరారు. ఈ సందర్భంగా బుధవారం చింతలపాలెం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఎంఈఓ సైదా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతన మండలం ఏర్పాటు అయ్యి ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష ఏర్పాటు చేయకపోవడం సరైన పద్ధతి కాదని, ఈ విద్యా సంవత్సరం నుంచే పరీక్ష కేంద్రాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఎంఈఓని కోరారు. ఈ కార్యక్రమంలో ఆది, చరణ్, సోహైల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకే తొలిమెట్టు

నవ తెలంగాణ -ఆత్మకూర్‌ఎస్

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలి మెట్టు కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగంగా ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల స్థాయి తొలి మెట్టు టిఎల్‌ఎం మేళను ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలలో నాణ్యమైన విద్య బోధించేందుకు పాఠాలు సులువ రీతిలో అర్థమయ్యేందుకు బోధన సామగ్రి ఎంతో అవసరమన్నారు. మండల విద్యాధికారి ధారాసింగ్ మాట్లాడుతూ బోధనోపకరణాలతో విద్యార్థులకు బోధన సులభతరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగెళ్ళ వీరారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్సై యాదవేందర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్, శ్రీదేవి, రంగాచారి, కృష్ణ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు గోపగాని సుధాకర్, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస నాయుడు, జిల్లా జానయ్య, సుదర్శన్ రెడ్డి, రఘు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ శాసనసభ ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని టీడీపీ జిల్లా నాయకుడు మండవ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణం చేపట్టాల ని డ్రైన్లను నిర్మించాలని మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని పట్టణం మొత్తం మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా రామస్వామి గట్టు వద్ద ఉన్న అసంపూర్తిగా ఉన్న కాలనీ ఇళ్ల ను వెంటనే పూర్తిచేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కల్లుగీతగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ముగాని వెంకటేశ్వర్లు, టిఎన్‌టియు సి రాష్ట్ర కార్యదర్శి రోశపతి, చల్లా వంశీ, వల్లభదాసు కోటయ్య పెండింగ్ అంజయ్య, సుబ్బారావు, ఎలక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



లూయిస్ బ్రెయిలీ ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ 214వ జన్మదిన వేడుకను జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం లూయిస్ బ్రాయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ యొక్క జీవిత గొప్పతనం గురించి, అంధులకు బ్రెయిలీ గారు చేసిన సేవల గురించి కలెక్టర్ వివరించారు. లూయిస్ బ్రాయిలీ యొక్క జీవిత చరిత్ర గురించి కొన్ని ముఖ్య ఘట్టాలను కలెక్టర్ తెలిపారు. ఆయన కనుగొన్న లిపి ప్రపంచమంతా ఉన్న అంధుల జీవితాల్లో వెలుగును నింపిందని కలెక్టర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రంగాలలో అంధులు ముందంజలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్యాదికారి కోటచలం లూయిస్ బ్రెయిలీ గురించి మరియు అంధుల యొక్క గొప్పతనం గురించి మాట్లాడారు.తదుపరి అంధుల సంఘాల ప్రతినిధులు పాటలు పాడటం జరిగింది మరియు లూయిస్ బ్రెయిలీ యొక్క చరిత్రను కొనియాడారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ 214 వ పుట్టిన రోజును పురస్కరించుకుని కేక్ ను కట్ చేయడం జరిగినది,సూర్యాపేట అంధుల ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం నుంచి జిల్లా అధ్యక్షులు చేవుగాని సోమయ్య లూయిస్ బ్రాయిలీ గురించి మాట్లాడారు. శ్రీమతి జ్యోతి పద్మ, జిల్లా సంక్షేమ అధికారిణి దివ్యాంగుల హెల్ప్ లైన్ 155326 పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఇ.వో సురేష్ కుమార్,సివిల్ సప్లై డి.ఎస్.వో పుల్లయ్య, ఇ.ఇ.పి.ఆర్,డి.సి.హెచ్.ఎస్, సి.డి.పి.వో రూప,కార్యాలయ సూపరింటెండెంట్ హుస్సేనా,సంజీవ,ఎఫ్ఆర్ఓ వినోద్ కుమార్,డి.పి.ఏ రాము,డి.సి కృష్ణ ,కార్యాలయ సిబ్బంది మరియు అంధుల ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు,బి.శ్రీధర్ ,బి.ఉమారాణి,డి.శ్రీదేవి,సిహెచ్.సుశీల దేవి తదితరులు పాల్గొన్నారు.

టీఎల్‌ఎం బోధన అభ్యసన సామాగ్రిని పరిశీలించిన ఎమ్మెల్యే గాదరి

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన టి.ఎల్. ఎం మేళాను బుధవారం పరిశీలించిన తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యాస సామాగ్రి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం మూలంగా విద్యార్థుల్లో పటానా శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం అదనపు తరగతి గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రమణారెడ్డి తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజనీ రాజశేఖర్, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత సురేందర్రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి,, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, జడ్పిటిసి దుపటి అంజలి రవీందర్, ఎంపీడీవో ఉమేష్ చారి, ఎంఈఓ శాంతయ్య, ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, శ్రావన్ కుమార్, జి. ఆనంద భాస్కర్, వి ఎల్ ఎన్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల ప్రజల ఆరోగ్య సౌకర్యార్థమై సమకూర్చిన అంబులెన్స్ నిర్వహణ ఖర్చులకు రామలింగంపల్లి ఎంపీటీసీ ఎర్వ హేమంత్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ బి. సరిత ,ఎంపీటీసీ ధీరావత్ శ్రీహరి నాయక్, , శ్రీ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి పర్యవేక్షకులు, నాయకులు గొడుగు చంద్రమౌళి, యంజాల సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి టోల్ ప్లాజాలో ఉద్యోగ అవకాశాలు

- జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఈ నెల 6న ఉదయం 11 గంటలకు యాదాద్రి టోల్ ప్లాజాలో పది ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనునట్టు జిల్లా ఉపాధి కల్పనా అధికారి సాహితి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పొంది కంప్యూటర్ పరిజ్ఞానం కలవారు తమ బయోడేటాతో ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం



నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి నష్టం కలిగించే నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంట్లో ప్రవేశ పెట్టే ప్రయత్నం చేస్తుందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం రాచకొండ గుట్టల్లో వల్లూరి శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన తేరట్ పల్లి గ్రామ శాఖ సమావేశంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహాతో కలిసి ఆయన మాట్లాడారు ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసేందుకు కేంద్రం విద్యుత్ సంస్కరణల తేచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రై తాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికీ కేంద్రం ఉచిత విద్యుత్ కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయకుండా కేంద్రం నిత్యావసర సరుకుల చట్టం తెచ్చి పేదలపై బారాలు మోపే కుట్ర చేస్తుందన్నారు.ధరల పెరుగుదల నియంత్రణ చట్టం చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఏండ్ల తరబడిగా తాత్సారం చేస్తుందన్నారు. వెంటనే పార్లమెంటులో కనీస మద్దతు ధర చట్టం చేయాలని రైతు ఆత్మహత్యల నిరోధక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మోడీ 8 యేండ్ల పాలనలో దేశ వ్యాప్తంగా 4.5లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మునుగోడు నియోజక వర్గంలో జరిగిన ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రైతు రుణ మాఫీని ఏకకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వ తరహా సంక్షేమ చట్టాలను అమలు చేయాలన్నారు.బీజేపీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటసన్ని నిర్వీర్యం చేసేందుకు హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తుందన్నారు. .తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమన్నారు.నైజాం రాచరిక పాలన పై కమ్యూనిస్టులు చేసిన పోరాటమని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట ప్రభాకర్,పగిల్ల శ్రీను,అవ్వారి కొండయ్య,కట్ట శ్రీను, ఓర్సు వెంకన్న, అచ్చిని శ్రీను తదితరులున్నారు.



విద్యార్థుల్లో శాస్త్రీయ స్ఫూర్తిని పెంపొందించేలా బోధన చేపట్టాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

విద్యార్థుల్లో శాస్త్రీయ స్ఫూర్తిని పెంపొందించేలా బోధన చేపట్టాలని, వారి ఆలోచనలను విస్తృతం చేసేలా కృషి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బెంగుళూరుకు చెందిన రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వారు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు రసాయన శాస్త్రంపై రెండు రోజుల వర్క్ షాపును ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సైన్స్ అభివృద్ధిలో విద్యార్థులను మమేకం చేసి కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సహించాలని, తర్కపరమైన శాస్త్రీయ ఆలోచనా ధోరణిని విద్యార్థులలో కలిగేలా బోధన ఉండాలని, విద్యార్థులలో శాస్త్రీయ స్ఫూర్తిని పెంపొందించేలా బోధన చేపట్టాలని సూచించారు. ఒక సైంటిస్టును తయారు చేయగలిగితే వారు మరింత మందిని భారతదేశానికి శాస్త్రవేత్తలను అందించగలరన్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ సైన్స్ అనేది ప్రకృతి లోనే వుందన్నారు. విద్యార్థులు సహజంగా పరిశీలన చేసేలా, వివరణాత్మకంగా ఆలోచనలు చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, బెంగులూరు రాయల్ సొసైటీ మెంబర్స్ జయతీర్థారావు, పద్మ ప్రభ, పీర్షావలి, కరీమా, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంధుల జ్ఞాన వెలుగు లూయిస్ బ్రెయిలీ

నవతెలంగాణ - భువనగిరి

అంధుల జ్ఞాన వెలుగు లూయిస్ బ్రెయిలీ అని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాశ్ అన్నారు. బ్రెయిలీ జయంతి సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలో బుధవారం ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి గణ నివాళి అర్పించారు. అనంతరం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సురూపంగా ప్రకాష్ మాట్లాడుతూ బ్రెయిలీ బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కండ్లను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా కోల్పోవడం జరిగిందని,అయినా నిరాశ చెందకుండా అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కాటపల్లి రజిత, జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి ,మహిళా కన్వీనర్ కొత్త లలిత ,జిల్లా నాయకులు ఇంజ పద్మ ,జహంగీర్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం శరాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చందపల్లి ఎలేందర్ అనారోగ్యంతోమృతిచెందాడు. బుధవారం కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కాంతి నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుకు కిష్టయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంతి మధు, కోశాధికారి దూడల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు పుట్ట స్వామి ,నాయకులు భూచక్రం. మల్లేష్. దశరథ. స్వామి తదితరులు పాల్గొన్నారు.

కోశాధికారిగా బాలకృష్ణ

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన గుర్రాల బాలకృష్ణ ఉమ్మడి నల్లగొండ జిల్లా పంచాయతీరాజ్ ఆరిడబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం కోశాధికారిగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దివాకర్ రెడ్డి నియామక పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వర చారి, ఉపాధ్యక్షులు సోమయ్య ,జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య ,వెంకటేశ్వర్లు, జయశ్రీ ,శ్రావణ్ కుమార్, కిరణ్, సందీప్ రెడ్డి ,ఆనందు, నవీన్, హరీష్ ,రామకృష్ణ, తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మహిళా రైతు నోముల సత్యలక్ష్మి (48) ప్రమాదవశాత్తు మృతిచెందింది. కుటుంబానికి బుధవారం పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు తరఫున రూ.30వేల ఆర్థిక సహాయాన్ని బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులు ఎలిమినేటి.మల్లా రెడ్డి , డైరెక్టర్లు బల్గూరి మధు సూధన్ రెడ్డి , సుబ్బురు మహేందర్ , బ్యాంక్ సీఈఓ దంతూరి నర్సింహ్మా, సిబ్బంది నల్లమాసు రాములు , గుర్రం.నాగరాజు , సంఘము సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి

ఇన్ఫోసిస్ కంపెనీ వారి మమత ట్రస్ట్ సమకూర్చిన స్కూల్ బ్యాగులను బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు బాగాయాత్, బీచ్ మోహల్లా ,గర్ల్స్ హై స్కూల్‌లో 8, 9, 10 తరగతి చదువుతున్న 270 మంది విద్యార్థులకు యువ టీం ఆధ్వర్యంలో డీఈఓ కె.నారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువ టీం కన్వీనర్ సూదగాని రాజు, వార్డు కౌన్సిలర్ ఉదయగిరి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, యువ టీం సభ్యులు బెల్లంకొండ సురేష్, చల్ల కిషోర్, పొన్న వినోద్, పెండెం వీరేంద్ర ప్రసాద్, కరిపె సురేష్, పొత్నక్ సన్నీ పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ -ఆలేరురూరల్

ప్రజా దర్బార్ ప్రారంభించడంతో ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సొంత వాహనం కలిగి ఉన్న కారణంతో పలువురు కుటుంబాల్లో అర్హులకు ఆసరా పెన్షన్లు నిలిపి వేశారని, ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి అర్హులకు తిరిగి పింఛన్లు పునరుద్ధరించి వారికి డబ్బులు అందజేసి మాట నిలబెట్టుకుందని బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య అన్నారు. . బుధవారం షారాజీపేటలో ఆయన మాట్లాడుతూ 159 మంది లబ్ధిదారులు అర్హులకు పింఛన్లు పంపిణీచేసిందన్నారు. ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యాదాద్రి భద్రతపై ప్రత్యేక దృష్టి

- రాచకొండ సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

తెలంగాణకే తల మానికంగా ఉన్న యాదాద్రి దేవస్థానం భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు రాచకొండ సిపి దేవేందర్ సింగ్ చౌహాన్ తెలిపారు.సిపి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి గుట్టకు విచ్చేసిన ఆయన ముందుగా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శనం చేసుకున్నారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నరసింహుని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు స్వామివారి కృపతో రాచకొండ ప్రజలకు సేవలు అందిస్తానన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో యాదాద్రి దేవస్థానాన్ని అన్ని హంగులతో నిర్మించారని కొనియాడారు.తెలంగాణ ప్రజలకు అద్భుతమైన దేవాలయం అందించిన ఘనత సీఎం కే దక్కుతుందన్నారు.



అంతకుముందు కొండపైన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయన వెంట డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ కోట్ల నరసింహారెడ్డి సిఐ సైదయ్య , డిఎఈఓభాస్కర్ శర్మ సూపర్ డెంట్ రాజన్ బాబు తదితరులు ఉన్నారు

టీఎల్ఎం ప్రదర్శనతో విద్యార్థుల్లో గుణాత్మక మార్పు

- డీఈఓ నారాయణరెడ్డి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

టీఎల్ఎం ప్రదర్శన విద్యార్థుల్లో గుణాత్మక మార్పును తీసుకువస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.నారాయణరెడ్డి అన్నారు. భువనగిరి మండల స్థాయి ప్రదర్శన బుధవారం రాయగిరిలోని సోమరాజు కృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లం, లెక్కలు, ఎన్విరాన్మెంట్ సైన్స్ నాలుగు విభాగాలుగా టీఎంఎం ప్రదర్శనను నిర్వహించినట్లు తెలిపారు. ప్రదర్శనలో ఒక్కో సబ్జెక్టులు ఐదు ఉత్తమ ప్రదర్శనలు ఎంపిక చేసి, ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ఉదయం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీసుబ్బురు బీరు మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, భువనగిరి డివిజనల్ పాలన అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, డి ఎస్ హీర్యా, కాంప్లెక్స్ ప్రజల ఉపాధ్యాయులు దశరథ్ రెడ్డి, భాస్కర్ ,సుజాత , శశి కుమార్, డాక్టర్ పోరెడ్డి రంగయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయేందర్ రెడ్డి, ఎస్ భాస్కర్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు దాదాపు 50 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు

- శ్రీరాముని అలంకారంలో ఊరేగిన నరసింహుడు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

తెలంగాణ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయంలో నిత్యారాధన లఅనంతరం అధ్యయనోత్సవాలలో భాగంగా దివ్య ప్రబంధ పారాయణం నిర్వహించారు అనంతరం లక్ష్మీనరసింహున్ని శ్రీరామ అవతార అలంకారంలో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు ఈ వేడుకల్లో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి , టెస్కాబ్ చైర్మెన్ రవీందర్‌రావు , డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి ఈఓ ఎన్ గీత ఉపకారి నిర్వహణ అధికారి సహాయ కార్యనిర్వాహన అధికారులు పర్యవేక్షకులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షునిగా బాలరాజు

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడిగా గుడే బాలరాజు బుధవారం నియమితులయ్యారు.. తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి, అధ్యక్షులు ప్రసాద్ ,రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ ,సమక్షంలో కండువా కప్పి రైతు సాధన సమితిలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల రాష్ట్ర అధ్యక్షులు జింకల యాదయ్య, మచ్చ పండు గౌడ్, సిహెచ్ మల్లేశం, నగేష్, విశ్వనాథ్, రాము తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని తుక్కాపురం గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో సర్పంచ్ నోముల పద్మా మహేందర్ రెడ్డి , ఎంపీటీసీ రాసాల మల్లేశం ఆధ్వర్యంలో దివిస్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ జనగాంమహేష్, పాలక్రాంతి గౌడ్, గ్రామ సెక్రెటరీ రాజు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటేశం, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛ యాదగిరిగుట్టకు కృషి చేయాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

స్వచ్ఛ యాదగిరిగుట్టకు ప్రజలందరూ సహకరించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కోరారు బుధవారం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సహకారంతో గుట్టలో చేపట్టే స్వచ్ఛ యాదాద్రి అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని మయూరి గ్రాండ్ హోటల్ లో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ యాదాద్రిలో భాగంగా డంపింగ్ యార్డ్ సేగ్రిజిగేషన్ యార్డులో తడి చెత్త పొడి చేత్త వేరుచేసి పట్టణానికి ఆదాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు .గుట్ట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో స్వచ్ఛ యాదాద్రి కార్యక్రమాన్ని తీసుకున్నామని వివరించారు. యాదాద్రి దేవాలయాన్ని ముఖ్యమంత్రి గిన్నిస్ రికార్డులు లెక్కించే విధంగా తీర్చిదిద్దాడని, అదేవిధంగా పట్టణాన్ని కూడా సర్వాంగ సుందరంగా చేసుకోవాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు .ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమెందర్, వైస్ చైర్మెన్ కాటంరాజు, కమిషనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు బబ్బురి మౌనిక ,ఆవుల మమత ,గుండ్లపల్లి వాణి ,సీస విజయలక్ష్మి ,గౌలికర్ అరుణ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

8న జిల్లాకు ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సంఘర్ష యాత్ర

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు

నవతెలంగాణ - భువనగిరి

ఈ నెల8న భువనగిరి టౌన్ కు వస్తున్న ట్రాన్స్ పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్ష యాత్ర ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్లూరి మల్లేశం, కొమటిరెడ్డి చంద్రారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని రైతు బజార్ వద్ద గల కారు అడ్డా వద్ద యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం, కొమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నూతన మోటారు వాహన చట్టం-2019 ని సవరించాలని, కోరినచోట అడ్డాల స్థలాలు,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భువనగిరి, యాదగిరిగుట్ట,ఆలేరు ప్రాంతాల్లో యాత్ర వస్తున్నట్లు తెలిపారు.ఈ యాత్ర లో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యస్ వీరయ్య,పుప్పాల శ్రీకాంత్ లు పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బొడ భాగ్యకార్ అడ్డ యూనియన్ ఉపాధ్యక్షులు రాములు నాయక్ ,ట్రాన్స్ పోర్ట్ నాయకులు ఊమర్,సురేష్, శ్రీనివాస్ రెడ్డి, స్వామి, పొచయ్య,నారాయణ, నర్సిరెడ్డి, క్రిష్ణ పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఈ ఆఫీస్‌లో డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు వెంటనే పిఆర్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్స్ కాంట్రాక్ట్ సర్వీసు మొత్తాన్ని కలుపుకొని సీనియార్టీని ఫిక్స్ చేయాలన్నారు. సబ్ స్టేషన్‌లో 4వ ఆపరేటర్‌ను నియమించాలన్నారు. ఆర్టిజన్ ఉద్యోగుల సర్వీసును పరిగణనలోకి తీసుకొని కన్వర్షన్ ఇవ్వాలన్నారు. ఆర్టిజన్ ఉద్యోగుల ప్రొవిజన్ వెంటనే విడుదల చేయాలన్నారు. గుర్తించబడని 136 మందిని వెంటనే ఆర్టిజన్‌లుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాష, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పశుమిత్రలకు న్యాయం చేయాలి

భువనగిరి రూరల్ : పశుమిత్రలకు కనీస వేతనం నిర్ణయించి ఆదుకోవాలని సీఐటీయూజిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పశుమిత్రల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌పమేలాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశు మిత్రులకు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశు మిత్రలు వరలక్ష్మి, లలిత, కవిత, కవిత శిరిష , మనీషా ,వసంత శ్రీలత, సంధ్య రాణి, లక్ష్మీ ,అనిత వసుధ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో శ్రీ కనకదుర్గ దేవాలయం నుండి రైల్వే ట్రాక్ కింద చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను రైల్వే శాఖ అధికారులు ఏడిఈ ప్రజల, సిపిడబ్ల్యు భూపేష్ గుప్తా బుధవారం వస్పరి శంకరయ్య తో కలిసి పరిశీలించారు. దుర్గమ్మ టెంపుల్ ముందు సీసీరోడ్డు వేసేందుకు రైల్వే ట్రాక్ కింది నుండి వాహనాలకు రాకపోకలకు ఇబ్బంది ఉన్నందుగా స్థానికులు రైల్వే అధికారులను సంప్రదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏయి నవీన్, కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, పత్తి వెంకటేష్ , ఎన్ నవీన్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.



సభ విజయవంతం చేయాలని పోస్టరావిష్కరణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలోని షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో ఈనెల 8న జరగనున్న యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ పెయింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీసీసీబీచైర్మెన్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పంగ కిషన్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కందుల నరసింహారావుతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపట్టణ



పుల్లూరి రవి, మండల ప్రధాన కార్యదర్శి పంగ దశరథ, బాలికరాజు ,కంఠం నాగరాజు, కందుల రామచందర్ ,బొప్పిడి యాదగిరి, యాదపాక మల్లేష్, సీస సతీష్, నర్ర రమేష్, గంగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



శేఖర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఉపసర్పంచ్ భానోత్ శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ నూనవత్ అశోక ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, కిషన్, శ్రీనివాస్ గౌడ్, బిచ్చు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా తరగతులకు హాజరైన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్

టీపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ బోయినిపల్లి లో గాంధీ ఐడియాలోజి కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ ఒక్కరోజు శిక్షణా కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. శిక్షణాకేంద్రం లో ధరణి లోపాలు, హాత్ సే హాత్ జోడో కార్యక్రమం, ఎన్నికల నిబంధనలు, నియమావళి, మీడియా రిలేషన్స్, మెంబర్‌షిప్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ప్రజాదరణ తట్టుకోలేక ఫోన్ కాల్స్ హ్యాక్

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ప్రజాదరణ చూసి తట్టుకోలేకనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ని హ్యాక్ చేస్తునారని సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేష్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలప్రజలకు దగ్గర అవుతున్నందుకే ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌ని అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీఎస్పీ ఎదుగుదల చూసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమంగా పోన్ కాల్స్ హ్యాక్ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ట్రెజరరీ రేపాకనర్సింహ్మా, పెద్దవూర మండల అధ్యక్షులు కుక్కమూడి ముత్యాలు, పర్వేధుల గ్రామ అధ్యక్షులు ఎలిమినేటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దామరచర్ల

టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను దామరచర్ల మానవ వనరుల కేంద్రం లో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు టీ. భోజ్యానాయక్, డీ. దాశివ, మండల కోశాధికారి బీ. శేఖర్, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్.మంగ్య నాయక్, పీ. పిచ్చయ్య , ఉపాధ్యాయులు బీ. సైదమ్మ ఊర్మిళ, పీ. వెంకటేశ్వర్లు, బీ .బాలరాజు, ఆర్.చంద్రునాయక్, శ్రీనివాస నాయుడు, శ్రీనివాస్‌నాయక్, మంజుల పాల్గొన్నారు.



చింతపల్లి : చింతపల్లి మండలంలోని కుర్మేడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అడపాల వాణి చేతుల మీదుగా టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు గ్యార సంపత్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటంలో టీఎస్ యూటీఎఫ్ ముందుంటుందన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమంతు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, స్వర్ణకుమారి, శోభ, ఆనంద్ బాబు, పద్మ, భాగ్యమ్మ, మాధవి, మేరీ తదితరులున్నారు.

ఎమ్మెస్పీ 10వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాజన సోషలిస్ట్ పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం పట్టణంలోని 14వ వార్డు మర్రిగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెస్పీ నల్లగొండ మండల ఇన్‌చార్జి బొజ్జ దేవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ పాల్గొని జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల, బడుగు బలహీన వర్గాల మహాజనుల కోసమే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్పీ ఆవిర్భవించిందని తెలిపారు. పార్టీని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఆదరించి రానున్న రోజుల్లో అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ నరసింహ, బొజ్జ రాము, బీపంగి చంటి, పందుల వెంకటేష్, పెంజర్ల ప్రశాంత్, ఎర్ర పవన్, ప్రశాంత్, కత్తుల కృష్ణ, బొజ్జ సాయి, బొజ్జ కృష్ణ, పందుల కైలాష్, బొజ్జ శ్రీను, వూటుకురి ప్రసాద్, చార్లెస్, బొజ్జ రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-చింతపల్లి



ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రశాంతపురి తండా సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ అన్నారు. బుధవారం ప్రశాంత్‌పురి తండాలో సీసీ రోడ్ల, ఓవర్ హెడ్ ట్యాంక్ పనులలో భాగంగా పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు ఏర్పాటుకై దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్‌ను కోరగా గ్రామాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేసుకొని తక్షణమే ప్రశాంత పూరి తండాలలో సీసీ రోడ్ల ఏర్పాటుకై తక్షణమే నిధులను మంజూరు చేయించారని , సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేశారని గ్రామస్తులు, సర్పంచ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కేతావత్ జగన్‌నాయక్, బాణావత్ రవి, బాణావత్ లాలు, బాణావత్ మల్లేష్, శ్రీను, లక్ష్మణ్, రమావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా శంకర్

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కొంపెల్లి గ్రామ మచ్చ పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికను బుధవారం ఎన్నికల అధికారులు మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా గ్రామంలోని మత్స్యకారులు పాల్గొని కొంపెల్లి గ్రామానికి చెందిన సూర శంకర్ ముదిరాజు ను అధ్యక్షుడిగా ఏకీభవంగా ఎన్నుకున్నారు . ఉపాధ్యక్షులుగా సుక్క శ్రీశైలం , కార్యదర్శిగా సూర చిన్న శంకర్ , డైరెక్టర్లుగా అన్యాలపు నరసింహ, సూర వెంకటేశ , సురేష్ , శ్రీశైలం , నగేష్ , రమేష్ ను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన సంగం బలోపేతం కోసం కృషి చేస్తానని తమ నియామకానికి సహకరించిన మత్స్యకారుల సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామపంచాయతీ నూతన భవన కార్యాలయంకు శంకుస్థాపన

నవతెలంగాణ-మాడుగుల పల్లి

ఇసుక బావి గూడెం గ్రామానికి చెందిన స్థల దాత తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి గ్రామపంచాయతీ నిర్మాణానికి రెండు గుంటల నర భూమిని గ్రామపంచాయతీ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. రూ. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ దాతలు ఇలా ముందుకు రావడం చాలా అభినందినీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నెల్లూరి దుర్గ ప్రసాద్, టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి కాసుల సత్యం, పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి



జడ రాములు యాదవ్, పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జానీమియా, జిల్లా అధ్యక్షులు సైదా నాయక్, టి ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి సయ్యద్, స్థానిక సర్పంచి నిమ్మల గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-మునుగోడు



కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు యువకులని ఉద్యోగ అవకాశాలతో పాటు అనేక విధాలుగా మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్ రెడ్డి మండిపడ్డారు . బుధవారం యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బూత్ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారం ఉన్న మోడీ ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఇస్తా అని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాలయాపన చేయడంతో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగి యువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .దేశ వ్యాపితంగా యూత్ కాంగ్రెస్ ప్రతి బూత్ ను బలోపేతమే లక్ష్యం గా పని చెయ్యాలని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకు రావటం లో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మందుల సైదులు , కిష్టపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు , మండల నాయకులు సూరిగి నర్సింహా , అరెళ్ల సైదులు , దుడిమెట్ల సైదులు , నక్క వెంకన్న , నీరుడు శేఖర్ , సుర్వి రమేష్ , బాబు , శ్యామ్ , వేణు , మచగిరి గణేష్ , కొంగ రాజు , జనగాం రాము , దోటి వెంకన్న , సాయి , గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

ముత్తయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన ఓగ్గు ముత్తయ్య మృతి బాధాకరమని ఆ గ్రామ సర్పంచ్ తాటికొండ సంతోష సైదులు అన్నారు. గురువారం ముత్తయ్య మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తయ్యకు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలకురి యాదయ్య, మాజీ ఎంపీటీసీ కర్నాటి లింగయ్య, చింతల బిక్షం, మేడి కర్ణకార, మేకల అంజయ్య, జీడిమడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డుల ప్రదానోత్సవం

నవతెలంగాణ-చింతపల్లి



సావిత్రిబాయి 192 వ జయంతిని పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర మహిళా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో వివిధ రంగాలలో ప్రతిభను ప్రదర్శించిన, సేవలు చేసిన మహిళలను సన్మానించారు. సన్మానించిన వారిలో దేవరకొండ డివిజన్ నుండి చిలువేరు సత్యమ్మ, పులి ఝాన్సీ లక్ష్మి, పుణ్య శైలజ, దాసరి రమాదేవి, మోర శ్రీదేవి, నక్క మౌని పద్మలత, ఎర్ర రమణ, కొండ మల్లేశ్వరి, పగిడిమర్రి సంపూర్ణ రాణి ఉన్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిరికొండ జనార్దన్ రాజు చారి, నేతల వెంకటేష్, మద్దిమడుగు రామస్వామి, ఎర్ర కృష్ణ, నక్క వెంకటేష్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ శిక్షణా తరగతుల్లో పోత్నక్ ప్రమోద్ కుమార్

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పీసీసీ ఉపాధ్యక్షులకు ప్రధాన కార్యదర్శులకు జిల్లా అధ్యక్షులకు హైదరాబాద్ బోయిన్ పల్లిలో గాంధీజీ ఐడియాలజీ సెంటర్‌లో కాంగ్రెస్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈశిక్షణ తరగతులలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ఏఐసీసీ సెక్రెటరీ బోస్ రాజు పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మెంబర్‌షిప్, ఇన్సూరెన్స్ ,ఎన్నికల నిబంధన నియమావళి మీడియా రిలేషన్స్ తదితర అంశాల పైన శిక్షణ తరగతులు జరిగాయని ఆయన తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల సబ్ సెంటర్లలో కాంట్రాక్ట్ పద్ధతిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లుగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ కొండలరావులు సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ అధికారి పోస్టుకు ఎంబిబిఎస్ పూర్తి చేసి టీఎస్ మెడికల్ కౌన్సిల్ లో నమోదయి ఉండాలని, ఆయుర్వేద మెడికల్ అధికారికి బి ఏ ఎం ఎస్ పూర్తిచేసి మెడికల్ కౌన్సిల్లో నమోదయి ఉండాలని పేర్కొన్నారు. బీఎస్సీ నర్సింగ్ స్టాఫ్ నర్స్ చేసినవారు ఉత్తీర్ణులై ఉండి టీఎస్ నర్సింగ్ కౌన్సిల్ లో నమోదయి, కమ్యూనిటీ హెల్త్ లో ఆరు నెలల బ్రిడ్జి కోర్సు పూర్తి చేసి ఉండాలని, స్టాఫ్ నర్స్ (జిఎన్ఎం) పోస్టుకు జిఎన్ఎమ్ పూర్తి చేసి టీఎస్ నర్సింగ్ కౌన్సిల్ లో నమోదయి ఉండటమే కాకుండా, కమ్యూనిటీ హెల్త్ లో ఆరు నెలల బ్రిడ్జ్ కోర్స్ చేసిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 7 వ తేదీలోగా 200 రూపాయల రుసుముతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నల్లగొండ లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. దరఖాస్తు ఫారాన్ని జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్సైట్ nalgonda. nic. in ద్వారా పొందాలనితెలిపారు.మరిన్ని వివరాలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నల్లగొండ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

హై స్కూల్ లో బియ్యం అపహరణ పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ - నాంపల్లి

మండల కేంద్రంలోని నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాలలోకి ప్రవేశించి కంప్యూటర్ రూమ్ తాళం పగలగొట్టడానికి విశ్వ ప్రయత్నం చేసి అది పగలకపోవడంతో పక్కనే ఉన్న కిచెన్ స్టోర్ రూమ్ తలుపును సగభాగం పగల కొట్టి లోపలికి ప్రవేశించి విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం వినియోగించే రెండు బస్తాల(క్వింటాలు) సన్న బియ్యాన్ని అపహరించారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే సంజీవరావు నాంపల్లి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే సంజీవరావు విలేకరులతో మాట్లాడుతూ పొద్దంతా పాఠశాలలో విద్యార్థులు విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లిపోగానే రాత్రి వేళలో గుర్తుతెలియని ఆకతాయిలు అత్యధిక విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కావాలని పాఠశాల పరువు ప్రతిష్ట లకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా పాఠశాల తరగతి గదుల్లో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళలో, సెలవు దినాల సమయంలో మద్యం సేవించి సీసాలు పగలగొట్టడం, మలమూత్ర విసర్జన, గుట్కాలు పాన్ పరాకులు తిని ఊయడం, సిగరెట్లు తాగి పడేయడం చేస్తూ పాఠశాలను అపరిశుభ్రతకు గురిచేశారని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో కొంతకాలం ఆకతాయిల ఆగడాలు ఆగిపోగా తిరిగి అలాంటి పరిస్థితి ఇప్పుడు పునరావృతమైందన్నారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం వినియోగించే బియ్యాన్ని కూడా వదలకుండా అపహరించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కంప్యూటర్ గది తాళం ఒకవేళ పగిలి ఉంటే కంప్యూటర్లను సైతం అపహరించే వారని, లేదా ధ్వంసం చేసేవారని కే సంజీవరావు అనుమానం వ్యక్తం చేశారు. పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న, దొంగతనానికి పాల్పడిన ఆకతాయిలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. నాంపల్లి పుర ప్రముఖులు, యువత, విద్యావంతులు, మేధావులు ఆకతాయిల ఆగడాలపై నిఘా పెట్టి సకాలంలో అరికట్టకపోతే భవిష్యత్తులో పాఠశాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని హెడ్మాస్టర్ కే సంజీవరావు చెప్పారు.



గీత కార్మికునికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ-కట్టంగూరు

మండలంలో బొల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని పెరిందేవిగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పెద్ది సతీష్ ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 15 వేల రూపాయలు తాడి కార్పొరేషన్ నుంచి మంజూరు అయ్యాయి అట్టి చెక్కును బుధవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చౌగాని సీతారాములు, సతీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ , మండల కార్యదర్శి దండంపెల్లి శ్రీను , మండల గౌరవ అధ్యక్షులు తండు నరస్సింహ్మా , నకిరేకల్ మండల అధ్యక్షుడు గుడు గుంట్ల బుచ్చి రాములు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శేఖర్ దంత వైద్యశాల ఎండీ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నోముల భగత్ నాగార్జునసాగర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ రాష్ట్ర నాయకులు సంపత్‌కుమార్, కర్ణ బ్రహ్మానందరెడ్డి, పెద్దవూర జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నందికొండ చైర్పర్సన్ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మెన్ మంద రఘువీర్, పిఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగత నాయక్, రామకృష్ణ, రమేష్ జి, బిఆరెస్ నాయకులు అబ్బాస్, కృష్ణయ్య, చంద్రమౌళి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్, ఎస్.సి సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్, బీఆర్ఎస్ యువజన నాయకులు రాజేష్ నాయక్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

37వ రోజుకు దీక్షలు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 37వ రోజుకు చేరుకున్నాయి.37వ రోజు గ్రామస్తులు వంట వార్పు కార్యక్రమం నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. కాగా వంటా వార్పు కార్యక్రమాన్ని ఎస్‌వి డెక్కన్ ఇంపెక్స్ డైరెక్టర్ మహమ్మద్ సమిఉద్దీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, దొంకేన అశోక్, ఎండి బాబా, దొంకేన ప్రభాకర్, నకిరేకంటి సుధాకర్ , ఉడుత దేవేందర్, రావుల నందు, ఉడుత మహేందర్, కుచుల భిక్షపతి, కుసుమ రాజు, జిన్న నర్సింహ, సత్తయ్య, హరినాద్, గ్రామస్థులు, నిర్వాసితులు పాల్గొన్నారు.

నరసయ్యచారికి నివాళి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పట్టణానికి చెందిన కాళోజు నరసయ్య చారి ఆరోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని బుధవారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి,బీంగి రవి, మంగ నర్సింములు, పత్తి వెంకటేష్ కాలనీ వాసులుతదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళాకారుడు నరసయ్య చారి అనారోగ్యంతో మండల కేంద్రంలో బుధవారం మరణించగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి, మృత దేహానికి కాంగ్రెస్ కండువా కప్పి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోటీపీసీసీ సెక్రటరీ జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్ ,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, ఎక్స్ ఎంపీటీసీ ఎం డి జాయినుద్దీన్, మైనారిటీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ మసూద్ ,ఎం డి జావిద్, నాగరాజ్ పాల్గొన్నారు.

భాస్కర్‌కు సన్మానం

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి ఎల్ఐసీ కార్యాలయంలో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. కొన్నేండ్లుగా ఏజెంట్ మిత్రులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న గడ్డం భాస్కర్ ఏఏఓ గా ఉద్యోగొన్నది పొందిన సందర్భంగా బుధవారం ఆయన లియాభి నాయకులు బ్రాంచ్ ఏజెంట్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్ ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకన్న కోశాధికారి గజవెల్లి ప్రవీణ్ కుమార్ డివిజన్ నాయకులు గద్దె నరసింహ, అబ్బగాని వెంకట్ అన్నం వీరారెడ్డి ఏదునూరు మల్లేష్, పెంట చంద్రమౌళి బొక్క రాంబాయి మోత్కూర్ అధ్యక్షుడు అనంతల వెంకటేశ్వర్లు, పకీర్ శ్రీశైలం రెడ్డి, గుర్రం లక్ష్మీనారాయణ, బొలిశెట్టి అజయ్ కుమార్, భువనగిరి అంజయ్య డి. పరశురాములు కే.అంజనేయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండలం కొలనుపాక మధిర గ్రామమైన రాజానగరంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో బీర్ల ఫౌండేషన్ క్యాలెండర్ బుధవారం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో పవన్ ,గోపాల్ ,రాజు, నాగరాజు, వీరంరాజు, శ్రీనివాసు ,నరసింహ, రాజు ,వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో బుధవారం ఆలేరు వ్యవసాయ మార్కెట్లోలో హమాలీలకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంచార్జ్ బీర్లా ఐలయ్య రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అమాలి సంఘం కార్మికులు, మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి రాక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి రోడ్డు శ్రీ వెంకటేశ్వర కాలనీ వద్ద సుమారు మూడు కోట్ల రూపాయల సీసీ రోడ్లు, వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరుకానున్నట్టు మున్సిపల్ చైర్మెన్ కొమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం లక్ష్మీ గార్డెన్‌లో జరిగే బహిరంగ సభకు హాజరుకావాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల పరిధిలోని చిరుమర్తి గ్రామపంచాయతీలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం నుండి నాన్ ప్లాన్ ఫండ్స్ ద్వారా నాలుగు కోట్ల ముప్పైనాలుగు లక్షల నిధులతో గ్రామంలో 11వ కిలోమీటర్ రాయి నుండి పాములపాడు గ్రామపంచాయతీ 21వ కిలోమీటర్ రాయి వరకు పది కిలోమీటర్ల మేర రెన్యువల్ ఆర్ అండ్ బి రోడ్డుకు శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు చేయడానికి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, స్థానిక సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం, జెడ్పీ ఆప్షన్ మోషన్ అలీ, పిఏసిఎస్ చైర్మన్ వేములపల్లి జేరిపోతుల రాములు గౌడ్, సర్పంచులు మంగ యాదయ్య, కోటిరెడ్డి, అధికారులు ఎంపీడీవో జితేందర్ రెడ్డి, దినేష్ రెడ్డి, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ పాలక్ బూత్ కమిటీ సమావేశం

నవతెలంగాణ -అడ్డగూడూర్

మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో బుధవారం తుంగతుర్తి నియోజకవర్గం పాలక్ బూతు కమిటీ సమావేశం నిర్వహించడం చారు.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాలక్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై మాట్లాడారు. ఈనెల 7న జరిగే బూత్ కమిటీ సమావేశంలో ప్రతి బూత్ నుండి 22 మంది చొప్పున హాజరైనచో ఆ బూతు ను ఏ గ్రేడ్ కింద తీసుకోనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, ప్రధాన కార్యదర్శి సాయిబాబా , తుంగతుర్తి కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

:విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గోకరం గ్రామంలో మంగళవారం సాయంత్రం రైతు వేదిక వద్ద చోటుచేసుకుంది. బాధితుడు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోకారం గ్రామానికి చెందిన రైతులు నత్తి గోపాల్ వ్యవసాయం భావి వద్ద బర్రెలను మేపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.లక్షా 10వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి,తమకు న్యాయం చేయాలని కోరారు.

బీజేపీ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వైయస్‌యన్ గార్డెన్ లో ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, మాజీ శాసనసభ సభ్యులు మొలగూరి బిక్షపతి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, కళ్లెం రవీందర్ రెడ్డి, ప్రభారి, రాష్ట్ర నాయకులు సుధా గాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ ఇన్చార్జ్ చిరిగే. శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యాక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ , యమ్ .సుభాష్ రెడ్డి , బయ్యని చంద్రశేఖర్ , పక్కీర్ రాజేందర్ రెడ్డి , పిసరి తిరుమల్ రెడ్డి , బొట్టు అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు పథకాన్ని సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని దళితులు ప్రగతిపతంలో నడవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. ఎల్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని రోలకళ్ళు, పావురాల గట్టు గ్రామాలలో దళిత బంధు పథకంలో మంజూరైన లబ్దిదారుల గేదెలు, కిరాణం షాపులు, ట్రాక్టర్లు, కార్లు సంబంధించిన యూనిట్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకం లో అవకతవకలకు చోటు లేదని,మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రలోభాలకు గురి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట మండలాభివృద్ధి అధికారి వర్కాల మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వినోద్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మెన్స్ టైలర్స్‌ను ప్రారంభించిన లపంగి నరసింహ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో గోవర్ధన్ మెన్స్ టైలర్స్ ని బుధవారం దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్, రవి, గోపి, బండ శీను, మాధగోని మహేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఉచిత బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి కార్డుదారునికి రేషన్ షాపుల ద్వారా నేటి నుండి 5 కేజీల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు డీఎస్ఓ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కార్డుదారులకు 4,470 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించినట్టు తెలిపారు. అంత్యోదయ కార్డుదారులకు 35 కేజీలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కేజీల చొప్పున ఉచిత బియ్యాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్డుదారులు రేషన్ షాప్‌ల ద్వారా బియ్యాన్ని పొందాలని సూచించారు.

గిరిజన సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

మంగళవారం హాలియా పట్టణంలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం మండల మహాసభలలో తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కోర్ర రాజునాయక్, మునావత్ హరి నాయక్, మండల ఉపాధ్యక్షులుగా హనుమంతు నాయక్, ఆంగోతు రాజు నాయక్, రమావత్ మోహన్ నాయక్, మండల సహాయ కార్యదర్శిగా చందునాయక్, పాండు నాయక్‌లను ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

సంక్షేమ గ్రామాలుగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-చిట్యాల

భారతదేశ పల్లెలన్నింటిని సంక్షేమ గ్రామాలుగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అనే నానుడిని సీఎం కేసీఆర్ సార్థకం చేస్తున్నారని అన్నారు. జెడ్పీటీసీ ధనమ్మ, సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, ఎంపీటీసీ దశరథ పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డిని కలిసిన సోమిరెడ్డి

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి బుధవారం డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు .అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్టీ కార్పొరేషన్ రుణాలను వెంటనే ఇవ్వాలి

లంబాడ హక్కుల పోరాట సమితి

నవతెలంగాణ -పెద్దవూర

మంజూరైన ఎస్టీ కార్పొరేషన్ రుణాలను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని లంబాడ హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సకృనాయక్ డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు దరఖాస్తు పెట్టుకొని రెండు సంవత్సరాలైనా ఇప్పటికి ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయలేదని విమర్శించారు. 2021-22 సంవత్సరంలో వచ్చిన ఎస్టీ కార్పొరేషన్ రుణాలను రాజకీయ వర్గపోరు తోటి గిరిజనులకు వచ్చే సంక్షేమ పథకాలకు అడ్డు తగులుతున్నారని మండిపడ్డారు.వెంటనే ప్రజా సమస్యల పై దృష్టి సారించి వారికి వచ్చే ఎస్టీ కార్పొరేషన్ రుణాలను ఇవ్వాలని ప్రభుత్వ అధికారులకు కోరారు. లేనిపక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

లింగయ్యకు నివాళులు

నవతెలంగాణ -అడ్డగుడూర్

మండల పరిధిలోని ఆజింపేట గ్రామానికి చెందిన కన్నెబోయిన లింగయ్య తెల్లవారుజామున మరణించారు. వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అడ్డగుడూర్ బీఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు లింగాల అశోక్ గౌడ్. వీరితో పాటు బీఆర్ఎస్ మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బైలిక వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు నోముల మల్లేశ్, నిమ్మల శ్రీను, నిమ్మల నరేష్, లింగాల కుమార్, మంద విష్ణు, లింగాల మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నెట్ బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని లోని డివైన్ మెర్సీ పాఠశాల విద్యార్థులు గత నెల 30న నాగార్జునసాగర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జరిగిన సీనియర్ నెట్ బాల్ సెలక్షన్ లో ఉత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలకు ముగ్గురు విద్యార్థిని-విద్యార్థులు ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ హేర్మన్ రాజ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బాలుర విభాగంలో ఆర్.ఈశ్వర్, బాలికల విభాగంలో జె.మధు,బి.సాయి ప్రియలు ఎంపికయ్యారని చెప్పారు. వీరు ఈనెల 6,7,8వ తేదీలలో ఖమ్మం లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో నల్లగొండ జిల్లా జట్టు నుండి పాల్గొననున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 5వ సీనియర్ నెట్ బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ హేర్మన్ రాజ్, పాఠశాల పి.ఈ.టి మంగ్యా నాయక్, ఉపాధ్యాయుని- ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులను ఫాదర్ హెర్మన్ రాజ్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.